# ధర్మాధర్మాలు

## శ్రీనివాస శిరోమణి

**శ్రీ**నివాస శిరోమణి కవి, పండితుడు, కథకుడు. 1890 దశకంలో జన్మించి, దాదాపు 1960 వరకు సాహిత్యసేవ సాగించారు. నవ్య సాహిత్య పరిషత్తులో కీలకమైన పాత్ర వహించిన వారిలో వున్నారు. 1924లో మొక్కపాటి బారిష్టర్ పార్వతీశం నవలకు వీరు రాయసకాడుగా వ్యవహరించారు. విద్య, వృత్తి వ్యాసంగాలు మద్రాసులో సాగాయి. ఆంధ్రపత్రికలో కొంతకాలం సంపాదక వర్గంలో పనిచేశారు. అనేక రామాయణాలను మథించి, శోధించి శిరోమణి రామాయాణాన్ని రచించారు. అది చాలా వాసికెక్కింది. అభ్యుదయ భావాలతో కొన్ని కథలు కూడా రాశారు. ఈ కథ 1947 (సర్వజిత్ నామ సంవత్సరం) ఆంధ్ర పత్రిక ఉగాది సంచికలో ప్రచురితమైంది.

**ఆ** జయిలులో కోటయ్యను మించిన హోదా కలవాడు మరొకడు లేడు. అతడు కాన్విక్టు వార్డరు. జయిలుకు వచ్చి పధ్నాలుగు సంవత్సరాలు అయింది అని విన్నాను. తెల్లవారు ఝూమున నక్షత్రాలు అస్తమించక పూర్వమే నిద్ర లేచేవాడు. దిక్కులు పిక్కటిల్లి పోయేట్టుగా "ఏ తీరున నను దయజూచెదవో ఇనవంశోత్తమ రామా!" అనే కీర్తన పాడడము మొదలు పెట్టేవాడు. ఆ కీర్తన పాడడము అయిపోగానే స్నానము చేసి పట్టెవర్ధనాలు తీర్చిదిద్ది పెట్టుకొనేవాడు. ఉదయభానుడికి ఎదురుగుండా నిలుచుని చేతులెత్తి నమస్కరించి ఏదో లోపల లోపల గొణిగేవాడు. ఆపాళంగా ఇక లాఠీ తీసుకొని తన వార్డు ఖయిదీల మీద పెత్తనము చేయడానికీ, ఆయా పనులు పురమాయించడానికీ కోటయ్య తయారు అయ్యేవాడు. ఖయిదీలందరికీ యములవాడికి మల్లే తోచేవాడు. వయస్సు బాగా ముదిరింది. కాని దేహము సడలలేదు. అతను మాదిగకులము వాడని అందరికీ తెలుసును. కాని అందరూ అతనిని గౌరవించి 'కోటయ్య గారూ' అని సంబోధించేవారు.

నేను జయిలుకు వెళ్లినరోజునే అతనిని చూచినాను. వారము రోజులు అయ్యేసరికి కోటయ్యతో సావాసము చేయవలెననే బుద్ధి పుట్టింది. మాకు ఇద్దరికీ బాగా సావాసము అయింది. చీకటిపడగానే లాంతరుతో తయారు అయ్యేవాడు. అతని కోర్కెమీదనే రామాయణము చదివి అర్థము చెపుతూ ఉండేవాడిని. అతను అత్యంత శ్రద్ధతో వింటూ ఉండేవాడు. మధ్య మధ్య ఉత్సాహము రాగానే రామదాసు కీర్తనలు పాడుతూ ఉండేవాడు.

పదిమాసాల సావాసము అయిపోయింది. నా రోజులు అయిపోతున్నవి. ఈ కోటయ్య ఎందుకు ఏమి నేరము చేసి వచ్చినాడో తెలుసుకోవలెననే జిజ్ఞాస నాకు చాలా రోజుల కిందటనే కలిగింది. అడుగుదామని చాలాసార్లు అనుకొన్నాను. కాని అడగడానికి కోటయ్య యీ పది మాసాలలోనూ అవకాశము ఇవ్వలేదు. ఆ రోజున రామాయణము ఇంకా అప్పటికి మొదలు పెట్టలేదు. కోటయ్య రాగానే "ఏం కోటయ్యా,

# ఆణిముత్యాలు

రామాయణము పూర్తి చేయకుండానే జయిలు నుంచి నేను వెళ్లిపోతానేమో" అన్నాను. "అవును, ఇంకా మీరు ఉండేది పదిహేను రోజులు – నాకు రామాయణము పూర్తిగా వినే అదృష్టము లేదు" – అంటూ ఒక పెద్ద నిట్టూర్పు విడిచి గోడకు చేరగిలబడ్డాడు కోటయ్య. అతని ముఖము వివర్ణము అయింది. కండ్ల వెంట జల జల కన్నీటి బిందువులు రాలుతూ ఉన్నవి. పెదవులు తడబడుతూ ఉన్నవి. అతనిలో అంత తత్తరపాటు కిందటి పదిమాసాలలో నాకు ఎన్నడూ గోచరించలేదు. నేనూ కంపించిపోయినాను. "ఏమి కోటయ్య – ఎందుకు అంత విచారము?" అని ప్రశ్నించినాను".

గద్గదస్వరముతో "నాకు రోజులు సమీపిస్తున్నవి.

ఒక సంవత్సరములో నన్ను విడుదల చేస్తారు" అన్నాడు.

"అట్లా అయితే సంతోషపడడానికి బదులు దుఃఖ పడతావేమిటి?" అన్నాను.

"దుఃఖము ఏమీ లేదు - బయటికి పోవడము అంటే ఏం చేయడము అనే చిక్కు నన్ను మహాబాధ పెడుతూ ఉంటుంది - అందుకే సూపరింటును సంవత్సరము అయిన తరువాత ఏదయినా యీ జయిల్లోనే ఉద్యోగం యిప్పించమని అడిగాను. అనుకూలముగా జవాబు చెప్పలేదు".

"అదేమిటి, ఎంతో కాలము ఈ జయిలులో ఉన్నావు - ఇకనయినా నీ పెండ్లాము బిడ్డలను పోయి చూడవలెనని నీకు లేదా"

"నేను ఒంటరివాణ్ణి. నాకు ఎవరూ లేరు"

"అయితే మరీ హాయి".

ఈ మాటకు కోటయ్య పెద్దపెట్టున నవ్వినాడు కాని బ్రహ్మాండము అయిన విచారము అతని ముఖములో కనిపించింది.

"అయితే నీ స్వగ్రామము పోవడము నీకు ఇష్టము లేదన్న మాట".

"అవును" అన్నాడు. అతని ముఖము వికసించింది.

"అయితే మా పూరు రా, నా దగ్గిర ఉందువు గానీ-"

"రోజూ రామాయణము చదువుతారా?"

"ఓ"

"అయితే సంతోషముగా వస్తాను. కాని-"

"కోటయ్యా, నీవు పెండ్లి చేసుకోలేదా?"-

"అదంతా అడగనూ వద్దు, నేను చెప్పనూ వద్దు"

"ఫరవాలేదు. నేను నీ కంటే చిన్నవాణ్ణి అయినా చెపుతున్నాను, చాలా విషయాలు దిగమింగినకొద్దీ బాధ ఎక్కువ అవుతుంది. ఆ బాధ మానసికముగానూ, దైహికముగానూ మనిషిని కుంగదీస్తుంది. అందువల్ల ఆ బాధ ఏదో మరి ఒకరితో - అందులో ఆత్మీయులతో చెప్పుకొంటే తీరిపోతుంది. పయిగా కర్తవ్యము బోధ పడుతుంది".

"ఏమో- నిజమోనేమో. కాని చెప్పను. చెప్పలేను"

"ఎందుకు అంతభయము? నాతో చెప్పడానికి సంకోచము ఎందుకు?"

"ఏం చెప్పమన్నావు పంతులూ?"

"నీవు అసలు ఏం నేరము చేశావు?"

కోటయ్య తల పంకించి "ఖూనీ చేశాను".

"అది మహాపరాధముగా తోచి బాధపడు తున్నావా?"

"నాకు తెలియదు. నేను చేసింది తప్పు కాదేమోను అనీ అనిపిస్తూ ఉంటుంది".

"అయితే ఏదయినా అన్యాయము భరించలేక ఖూనీ చేశావా?"

"పంతులుగారూ, ఎందుకు ఇన్ని ప్రశ్నలు వేయడము! తప్పో ఒప్పో - ధర్మమో అధర్మమో - పుణ్యమో

## కను సంజెల కలికి

**తొ**లి వేకువ లలివేళల కిరణచరణ మంజీరం
ఎడద విడిది సానువులో ఏటికోళ్లు చెప్పినట్టు
తుహిన బిందు ముత్య మొకటి
చామీకర క్రోడ మధ్య కోరకమై కదిలినట్టు
తెలవారిన నిస్తంద్రపు కల దందడి తలచి తలచి
వలకాకల తలవాకిలి తప్పనిసరి తెరిచినట్టు
సిగ్గు బరువు నెరవిడిలో అదటు అంకె పొంకమై
విరుపు తనువు వొరిపిడిలో మదుగు హోయలు దాగినట్టు
విచయంగా విరహంగా ఉదయ హృదయ గీతికి
నిట్టూర్పే పల్లవిగా చరణాలను అల్లినట్టు
మగత చవులు జోగుతున్న మందాక్షపు వెలుతురులో
ఊసులేని ఊలకొలుపు ఉంకు చెండు వైనావా...
అలల కేల లలనా...?

సంజె వెలుగు నారింజను తొనలు తొనలు ఒలిచి
అందమైన పెదవుల్లో ఇంద్రధనుసు వంచినట్టు
మధువాతెర మొగసాలకు మరియాదను పిలిచి పిలిచి
అలవోకల చిరునవ్వును అంపవెల్లి చేసినట్టు
హేమంతపు సాయంత్రం చేమంతుల స్వాంతానికి
పరిమళాలు పదిలపరచి పరిచయాలు చెప్పినట్టు
కనుసన్నల కందువలో కాక కాకలిస్తుంటే
సరివెన్నెల సందిట్లో చలిదుప్పటి కప్పినట్టు
రసజీవన తారళ్యపు విపంచికా తంతువుపై
చిగురుటాకు అంగుళాలకు చిత్తగతులు చెప్పినట్టు
వాలుతున్న కనురెప్పల జారుతున్న చీకటిని
కాంక్షలలది కనీనికల సురత సోమమైనావా
కలల పూల కొలనా...!!

-సాంధ్యశ్రీ

పాపమో చెప్పివేస్తాను. ఇంతకాలమూ ఎవరికీ చెప్ప లేదు. నా సంగతి అంతా వినండి. ఆ తరువాత అందుకు పరిహారము ఏమిటో సెలవు ఇవ్వండి” అంటూ కోటయ్య నా ముఖము వంక తేరిపార చూచినాడు.

అతని కథ వినడానికి నేను ఆసనశుద్ధిగా కూర్చున్నాను. 'వినండి' అన్నట్టు చూచి కోటయ్య ఈ విధముగా మొదలు పెట్టినాడు.

❖ ❖ ❖

ఆ ఊరికి వారు కరణాలు. మేము పెద్దమాదిగ వాండ్లము. చెరువుకింద అయిదుయకరాల మాగిలి భూమి - మరి అయిదుయకరాల జరీబు భూమి. ఇంకొక అయిదుయకరాల మెట్టభూమి- ఒక మూడు యకరాల పశువుల బీడు వారికి ఉండేది. రెండు కాండ్ల వ్యవసాయము. నేను పెద్దకమతగాడిని. నాకింద నలుగురు జీతగాండ్లు కాపులూ రెడ్లూ ఉండే వాండ్లు. కరణముగారి కమతము నాకు ముందు మావంశమ వారు ఎన్నితరాల కిందట ఆరంభించినారో నాకు తెలియదు. పధ్నాలుగు పురుషాంతరాలబట్టీ వారు ఆ గ్రామానికి కరణీకము చేస్తూ ఉన్నట్టూ మాకరణము గారే చెప్పినారు. మా తాత - మా నాయనా వారి కమతము చేయడము మాత్రము నేను ఎరుగుదును. మా కరణముగారు కరణీకానికి రావడమున్నూ, నేను కమతములో చేరడమున్నూ కొంచెము ఇంచుమించు ఒకేసారి జరిగింది.

నాకు బాగా వయస్సు ముదిరే వరకూ నేను పెండ్లి చేసుకోలేదు. మా కరణముగారే నన్ను పెండ్లి చేసుకోమని ప్రోత్సాహపరచి మా కులము వాండ్లు అందరితోనూ చెప్పి రెండు సంవత్సరాలు మా కులములో ఆయా సంబంధాలు స్వయముగా విచారించి, నాకు ఈడూ జోడూ అయినదాన్ని చూచి స్వయముగా నడుము కట్టుకొని నిలుచుని నా పెండ్లి చేయించారు.

మా కరణము గారు నాకంటే అయిదారు సంవత్సరాలు చిన్నవారు. వయస్సుకు చిన్నవారే కాని, వారు చాలా సమర్థులు, బుద్ధిమంతులు. ఈ తప్పు మా కరణము గారు చేసినారు అనడానికి వీలులేదు. ఆయన ఇల్లాలు ఆయనకంటే మరీ మంచి ఆమె. ఆ మహా యిల్లాలూ చేతితో కానీ, నోటితో కానీ, 'లేదు' అని ఎరగదు.

నా పెండ్లామున్నూ మంచిదే. నన్ను ఎన్నడూ దేనికీ కష్టపెట్టి ఎరగదు. అసలు దానికోవే మంచిది. మా

## నానీలు - పేనీలు

తానాకెళ్లి
తందానా అనాలని లేదు
ఆటాకెళ్లి
ఆడాలనీ లేదు

కావ్యకర్తనని
గర్వపడతావు గాని
ముందు
వాక్యం రాయడం నేర్చుకో

నడుం కట్టి
నడవరా అంటే
బట్టపేలిక
నడుముకి చుడితే ఎట్లా?

లోకంలో
ఆకలి చచ్చేదాకా
ఆకలి చావులు
తప్పవా మరి!

తల్లికి / బిడ్డలంటే ఎంతప్రేమో
భూమికి
చెట్లు కూడా అంతే

చుక్కల్లోకి
ఎగిరిపోవాలని ఉందా?
అయితే
ఒక చుక్కేసుకో!

నేటి కవిత్వానికి / లక్షణమా?
కవికి కూడా
అర్థం కాకపోవడమే

అతనికి
పరుగుదీయడం బాగా తెలుసు.
నాకేమో / గమ్యం తెలుసు

కాగితం
గాలికెగిరిపోతుంది
అక్షరాలు మాత్రం
అలాగే ఉంటాయి

కడుపులో ఉన్నప్పుడు తంతే
బాధలేదు
బయట ఉండి తంతేనే
నరకం

-డా॥ మనస చెన్నప్ప

కరణం గారికి తెగ పిల్లలు పుట్టినారు. ప్రతి రెండు సంవత్సరాలకూ పిల్లవాడో పిల్లో వారి ఇంట్లో పుట్టుకొని రావలసిందే. నాకు పిల్లలు లేరనే విచారము కలగలేదు. కాని పది సంవత్సరాలు అయ్యే సరికి మా ముసలిదానికి పిల్లలు లేరే అని విచారము విపరీతముగా బాధ పెట్టింది. చెట్లకూ పుట్టలకూ మొక్కుతూ ఉండేది. నా పెండ్లానికీ కడుపు వచ్చింది. నెలలు నిండేసరికి దాని ఒంట్లో ఏదోరుగ్మత ఏర్పడ్డది. మాకరణముగారే బలవంతము చేసి అది నీళ్లాడడానికి బస్తీలో ఆసుపత్రికి పంపించినారు. నా పెండ్లాము నీళ్లాడింది. ఆడపిల్ల పుట్టింది. కాని ఎన్ని మందులు వేసినా లాభము లేక పోయింది. అది అయిదో రోజున చచ్చిపోయింది. పసికందు మాత్రము మిగిలింది. ఆ పసిబిడ్డను తీసు కొనివచ్చి ఎట్లా పెంచినానో భగవంతుడికి తెలియ వలెను. పెంచినా, దానికి అయిదారు ఏండ్లు వచ్చే వరకూ నాకు మహాఅవస్థ అయింది. నన్ను అనేకసార్లు మళ్లీ పెండ్లి చేసుకోమని మా కరణముగారు చెప్పినారు. కాని నాకు మరొక ఆడదానిమీద మనసు పోలేదు. నేను పెండ్లి చేసుకోలేదు. ఆ ఆడపిల్లను పెట్టుకొనే కాలము గడుపుతూ వచ్చాను.

అది చిచింద్రీలాంటి పిల్ల. దానికి మా కరణం గారే జ్యోతి అని పేరు పెట్టారు. అందరూ దాని తెలివి తేటలకూ, దాని చాకచక్యానికీ మెచ్చుకొంటూ ఉండే వారు. తెలివితేటలే కాకుండా అది అందమయిన పిల్ల. ఉక్కుముక్కకు మల్లే ఉండేది. ఎంతపని అయినా ఇట్టే చేసివేసేది. దానికి ఏడో ఏడు వచ్చేసరికి నాకు ఉడక వేసి పెట్ట సాగించింది. నేను పొలము పనిలో ఉంటే నాతోపాటు అది నాకు ఏదో సాయలా చేస్తూ ఉండేది.

అయిదుయకరాల మాగిలి పొలములోనూ నాతో నిమిత్తము లేకుండా పదిమంది ఆడవాళ్ళనూ తీసుకొని రెండో రోజు చీకటి పడేసరికి వరినాటు అంతా అదే పూర్తి చేయించేది. నేను మెట్ట చేలో జడ్డిగము తోలుతూ ఉంటే అది ఒడికట్టుకుని గింజలు విడతలో బీరుపోకుండా వదిలేది. సాయంత్రానికి యకరమూ ఎదపెట్టడమూ పూర్తి చేసేవాండ్లము.

మా జోతి మంచెమీద నిలుచుని వడిసాల తీసుకొని గిరగిర తిప్పిందో - మహామొనగాడి దొంగ పిట్టలు కూడా మూడు ఆమడ పారిపోయేవి. దాని వడిసాల రాయి తగిలితే గింగిరాలు తిరుగుతూ పిట్ట నేల మీద పడి తన్నుకొని చావవలసిందే. మరి తిరుగు ఉండదు. దాని గురి అటువంటిది. ఊరుంపాలేల రైతులు మా చేను కాపలాకు రమ్మంటే మా చేను కాపలాకు రమ్మని బతిమలాడేవారు. వరహా యిస్తామనీ, మొహరీ ఇస్తామనీ ఆశపెట్టే వారు. నేను కానీ, నా జోతి కాని డబ్బు చూసుకోలేదు. మేము డబ్బు అవసరము ఎరగము. అన్నీ కరణముగారే సార్లా చేసేవారు. ఇది లేదు అనేది మేము ఎరగము. మా కులము వేరు. కాని వారి ఇంట్లో పండగ అయితే మాకూ పండగే. వారి అంతస్తుకు తగిన గుడ్డలు వారి ఇంటికి వస్తే మా అంతస్తుకు తగిన గుడ్డలు మా ఒంటి మీదికి వచ్చేవి. వారు పెరుగు తాగితే మేమూ పెరుగు తాగి నాము. గారెలు, బూరెలు, అరిసెలు, పరమాన్నము వారి యింట్లో ఆడవారు కష్టపడి వండే వారు. మాకు ఆ కష్టము ఏమీ లేకుండా చక్కగా రుచి చూసి రుచులు చెప్పేవాండ్లము.

ఇట్లా చూస్తూ ఉండగానే జోతికి పదిహేను సంవత్సరాలు వచ్చినవి. చీరే గీరే కట్టుకొని గుమ్మట ముకు మల్లే నాతోపాటు చేలో పాటు చేస్తూ ఉండేది. సరీగా వేళకుపోయి ఇంత ఉడకవేసి ఇట్లా చూసేసరికి దుత్త నెత్తిన ఎత్తుకొని వచ్చేది. ఇద్దరమూ ఒక గిన్నెలోనే కలుపుకొని తినే వాండ్లము. దానికి ఇంత వయస్సు వచ్చింది అని కానీ, దానిని మరి ఒక అయ్య చేతిలో పెట్టవలెనని కానీ నాకు తోచనే లేదు. అసలు ఆ ఊహే రాలేదు.

మా కరణం గారే ఒకనాడు "ఒరే కోటా - జోతికి పెండ్లి ఎప్పుడు చేస్తావురా" అన్నారు. అంతటితో నిద్ర మెలకువ వచ్చినట్టు అయింది. జోతి నా దగ్గర ఉండకుండా మరి ఒకడికి యిల్లాలుగా పోతుందని

## కవిత్వం!

రక్తంతో రాసినా
కన్నీటి లిపి అయినా
ప్రేమ ఒలకబోసినా
అది కవిత్వమే
ఒప్పుకుంటాను!
అది నీ మనసుకి
అద్దం పట్టాలి!
నా మనసుకి
అర్థమవ్వాలి!!

-జి.జి.కె.రావు

తోచేసరికి నాకు ఆశ్చర్యమూ, విచారమూ రెండూ ఒక్కసారి పెనవేసుకొన్నవి. ఇందుకు కాబోలు తల్లి దండ్రులు మొగపిల్లల కోసము తాపత్రయపడేది అనుకొన్నాను. వెంటనే "దొరా, జోతి పెండ్లికి తొందరేమి వచ్చింది? చైత్రమాసములో చిన్నదొర పెండ్లి చేయించండి" అన్నాను. మా దొర నా వంక ఎగాదిగా పరకాయించి చూచి "నిజమే" అన్నారు. ఆయన ఎందుకు అట్లా అన్నారో నాకు అప్పుడు సరీగా తెలియలేదు.

చిన్నదొర అంటే మా కరణముగారి జ్యేష్ఠ పుత్రుడు. మద్రాసులో మా కరణముగారి పెద్దఅల్లుడిగారి ఇంట్లో ఉండి ఇంగ్లీషు చదువుకొన్నాడు. పద్దెనిమిదో ఏడు వచ్చేసరికి మా పెద్దదొర చిన్నదొరను చదువు మాని వేయమన్నాడు. పెద్దపెద్ద చదువులు చదివితే కరణీకము చేయడని మా పెద్దదొర అభిప్రాయము. అందుకోసము చదువు మానుకొని రావలసింది అన్నాడు. చదువు మానడము చిన్నదొరకు ఇష్టము లేదు. అయితే పెద్ద దొర చండశాసనుడు. భయపడి చదువు మానుకొని చిన్నదొర ఇంటికి చేరినాడు. ఇంట్లో కూర్చుంటే మా చిన్నదొరకు తోచేదికాదు కాబోలు, తెల్లవారుతూనే పొలము వచ్చేవాడు. కొద్దిరోజులు అయ్యేసరికి పొలముపాటు స్వయముగా చిన్నదొర అజమాయిషీ చేయడము మొదలు పెట్టినాడు. అంతటితో నా బాధ్యత చాలా వరకు తప్పింది. యజమానే స్వయముగా చూచుకొంటూ ఉన్నాడు కాబట్టి నా పూచీ చాలావరకూ తగ్గిపోయినట్టే అయింది. చిన్నదొర వ్యవసాయములోకి దిగేవరకున్నూ నేను పగటివేళ నిద్రపోయి ఎరగను. అటువంటిది మధ్యాహ్నము అప్పుడు కాస్త కూరుకు తీయడము మొదలు పెట్టినాను. అంతేకాదు, నా జవాబుదారీ అనేది లేకపోయేసరికి సందెవేళ అయ్యే సరికి నాకు నిద్రవస్తూ ఉండేది. హాయిగా సొమ్మసిల్లి నిద్రపోతూ ఉండేవాణ్ణి.

మెట్టపంట దైవాధీనపు పంట. దైవము అనుకూలిస్తే పండుతుంది, లేకపోతే ఎండుతుంది. మాగాణి పంట చెరువులో నీరు సమృద్ధిగా ఉంటే పండుతుంది. అయితే మా చెరువు ద్వాదశవర్ష క్షామము వచ్చినా వట్టిపోదు. అందువల్ల ఏ పంట పండినా ఎండినా మాకు తిండి గింజలు ఉండవనే బాధ కానీ, మా పశువులకు పశుగ్రాసము ఉండదనే బాధ కానీ లేదు. ఇక జరీబుపయిర్లు మనుష్య ప్రయోజకత్వాన్ని పట్టి పండుతూ ఎండుతూ ఉంటవి. అది అంతా ఎద్దుమెడ మీది వ్యవసాయము. ఒక ఎద్దులు బావిలో నీళ్ళు తోడడముతోటే సరిపోదు. దానికి మొగవాడూ, ఆడుదీ కూడా తంటాలు పడవలెను. నేను మోటా తోలేవాణ్ణి - నేను మోటతోలినంతసేపూ నా కూతురు మళ్ళకు నీళ్ళు కట్టేది. ఈ జరీబు సాగుమీద మా చిన్నదొరకు మోజు పుట్టింది. "మోట కాదు. ఇంజనూ, పంపూ పెడుతాను. ఏటికి ఏడాదీ జరీబు సాగించవలసిందే"

## సెల్‌ఫోన్

మా ఇంట్లో ఓ మూల స్టూలు మీద
పిల్లి లాగా ముడుచుకు కూర్చుండే నీవు
లేచి నడిచి వచ్చి,
నా జేబు గదిలో నుండి కొన్ని వస్తువులను
ఖాళీ చేయించి ఆక్రమించినపుడైనా,
నీ దౌర్జన్యాన్ని నేను గుర్తించలేక పోయాను-

తీగల బంధనాలను పుటుక్కున తెంపేసుకొని
పక్షిలాగా ఎగిరి వచ్చి
నా చెవి మీద వాలినపుడయినా
నీ 'అతి చొరవను' నేను గమనించలేక పోయాను-

అంటి పెట్టుకొని ఉండే విషయంలో,
నా అర్ధాంగినే మించి
'పూర్ణాంగి'గా నీవు మారినప్పుడైనా
నీవు నెత్తికెక్కిన తీరును, అర్థం చేసుకోలేక పోయాను
అల్లంత దూరంలో వుండే హితులకో, స్నేహితులకో
ఆలోచనా పరిమళాలతో అక్షరాల మాలలు గట్టి
విస్తృత ఉత్తరమై పంపించే నా మనసు మీద,
మత్తుమందు జల్లి 'బిల్లుల వార్నింగు'లతో
కొంచెం మాటలకింద కుంచించుకు పోయేట్లు
చేసినపుడైనా, నీ అధికారాన్ని ఆలోచించలేక
పోయాను-
నన్ను నా నుండే దూరం చేసిన మాయా యంత్రానివి
నీవు!
కలాలకు అక్షరాలను దూరం చేసిన కౌటిల్యం నీది!
నా గుండె పీఠము మీద గుదిబండలాగా కూర్చుండి
నన్ను నియంత్రిస్తున్న 'దాదాగిరి' నీది!
నిన్ను వదిలించుకొనుటకు ఒకటే మార్గం-
మిత్రులారా! దయచేసి ఫోన్ చేయొద్దు... నేనూ
చేయను!

-కాసర్ల నరేశ్‌రావు

నన్నాడు. బావికి ఇంజనే పంపూ పెట్టినారు. ఇంజను ఆడించడము చిన్నదొర నా కూతురు జోతికి చూపించి నాడు. నా జోతే ఇంజన్ ఆడించేది. దొనలో నుంచి వచ్చినట్టు ఏకధారగా పంపు నీళ్ళు కుమ్మరిస్తు ఉండేది. పుట్లకు పుట్లు ఉల్లిపాయలూ, బండ్లకు బండ్లు పొగాకు, జల్లలకు జల్లలు వంకాయలూ, తెల్లవారే సరికి బస్తీకి మా జరీబులో నుంచి వెళుతు ఉండేవి. సాయంత్రము అయ్యేసరికి మా దొర ఇంట్లో టంకశాల మాదిరిగా రూపాయలు మోగుతూ ఉండేవి. అంతా మూడు పూలూ ఆరు కాయలూ మాదిరిగా సాగిపోతూ ఉంది.

జోతికి అన్నము ఇమడడము లేదు. తిన్నదంతా కక్కుకొనేది. ఎప్పుడూ తలనొప్పి అని పడుకొనేది. లేవ లేకపోయేది. మా పాటిలో వైద్యుడికి చూపించినాను. వాడేదో అన్నాడు. కాని నాకు నచ్చలేదు. ఏవేవో మందులు తింటూనే ఉండేది జోతి. "నేను ఈ బాధ పడలేను. చచ్చిపోతాను" అని జోతి నాతో అనటము మొదలు పెట్టింది. రాత్రింబవళ్లూ కండ్లు మిటకరించు కొని పడుకొని చూస్తూ ఏదో తదేకముగా ఆలోచిస్తూ ఉండేది. మాట్లాడించినా మాట్లాడేది కాదు. ఆ రోగము ఏమిటో తెలియలేదు. ఏదయినా గట్టివైద్యము చేయించ వలసిందని పెద్దదొరతో చెప్పినాను. డాక్టరు దొరసాని వచ్చి చూచింది. నన్ను బయటికి పొమ్మని పరీక్ష చేసింది. "నీ కూతురికేమీ భయము లేదు. హాయిగా ఉంటుంది" అని నాతో చెప్పి దానితో ఏదో చాలాసేపు మాట్లాడి వెళ్లిపోయింది. సంగతేమిటో అంతుపట్ట లేదు.

చీకటిపడేవరకూ నిబ్బరముగా ఊరుకొన్నాను. పెద్దదొరతో మాట్లాడి తెలుసుకొందామనుకొంటూ ఉండగా ఆయనే వచ్చినాడు. మేము ఇద్దరమే ఉన్నాము. మరి ఎవ్వరున్నూ లేరు. "ఏమిరా కోటా – జోతి తప్పు చేసింది. దానికి మూడో నెల కడుపు అని దొరసాని చెప్పింది" అన్నాడు పెద్దదొర. నేను నమ్మలేక పోయి నాను. ఉత్తర క్షణములో నా గుండెలు పగిలిపోయే దుఃఖము వచ్చింది. మనస్సును చిక్కబట్టలేక పోయి నాను. "దొరా, ఏమి చేయమంటావు" అని ప్రశ్నించాను.

"కోటా – తొందరపడకు. దాని ముందుగతి ఏమిటో జాగ్రత్తగా ఆలోచింతాము. ఇప్పుడప్పుడే దాన్ని ఏమీ అనకు" అని దొర సలహా చెప్పినాడు. కాని నాకు కాలు నిలవలేదు. నేనిక ఆయనతో మాట్లాడ లేక పోయినాను. ఆయన ఇంకా ఏమయిని చెప్పి నాడేమో నాకు వినిపించలేదు. హుటాహుటీ ఇంటికి వచ్చాను. జోతి అన్నము వండుతూ ఉంది. నన్ను చూచి నివ్వెరపోతూ నిలుచుంది. నేను బీటిలో నుంచి వచ్చినాను. నా బుజాన గొడ్డలి ఉంది. ఆ గొడ్డలితో జోతిని తెగవేయవలె ననిపించింది. చెయ్యి అప్రయత్న ముగా గొడ్డలి పిడి పట్టుకొంటున్నది. జోతి వలవల ఏడ్చింది. ఆ ఏడుపుకు నా పూనిక మారిపోయింది.

"నీ రోగం ఏమిటో తెలిసింది"

జోతి మాట్లాడకుండా తల వంచుకొంది.

"ఇటువంటి ఛండాలపు పని చేస్తావనుకోలేదు"

జోతి మాట్లాడలేదు.

"నీవు మోసపోయినావా – నీవే మోసపుచ్చి నావా?"

జోతి మాట్లాడలేదు.

"ఇటువంటి పాడు పనికి నీవు ఎట్లా ఒప్పు కున్నావు?"

మాటలేదు.

"చెపుతావా – ఈ గొడ్డలితో నీ శిరస్సు పగల కొట్టమన్నావా?"

"నేను ఒప్పుకోలేదు – బలవంతాన అయి పోయింది"

"ఆ బలవంతము చేసినవాడెవడో చెప్పు"

"చిన్న దొర"

## జటకా కహా?!

ఓ టాంగా, ఓ గాడీ, ఓ ఘోడా, నహీతో
బస్టాండులో నిల్చున్న గూడుబండ్లు,
పచ్చిక మేస్తున్న అశ్వాల దృశ్యాలు,
కహా! నహీతో, నైనహీతో–
కృష్ణరాయల 'శ్వేత విజయం',
టిప్పుసుల్తాన్ 'ఖుద్దూస్' నేస్తం,
నకుల, సహదేవుల అశ్వ హృదయం,
'ఛల్ ఛలో ఖాదర్ భయ్యా' శబ్దం,
'అరె అరె ఛలో, యహీ యహీ' టకటకలాస్యం,
యుద్ధాల్లో సకిలింతల వీర విహారం,
'ఖడ్గతిక్కన' శిరస్సందించిన స్వామిభక్తి,
బస్టాండ్లో, రోడ్లలో దృశ్యాలు, అదృశ్యం
అశ్వం, గుర్రం, ఘోడా, కహాగయాతుమ్!
ఆవోనా ఏక్ బార్! కరోనా మిలిట్రీ కదమ్!!

–పాయసం సుబ్రహ్మణ్య మహర్షి

" ఆఁ ఆఁ" అన్నాను. నమ్మలేక పోయాను. క్షణ లేశము ఆలోచించినాను. "ధగడీ, నిజము చెప్పు తున్నావా" అని గర్జనము చేసినాను.

"నాయినా – నిజము చెప్పినాను. ఆయనగాబట్టి వదలించుకోలేక పోయినాను. మరొకడు అయినట్ట యితే.... " అని జోతి వలవల ఏడ్చింది. క్రింద పడి దొర్లడము మొదలు పెట్టింది. నాకు పిచ్చెత్తినట్టి అయిపోయింది. నేను చతికిలబడిపోయినాను. నా దేహమంతా తుకతుక ఉడికిపోతూ ఉంది. "ఛీ ఛీ – ఇక నీ చేతి అన్నము తినను" అంటూ ఆ గొడ్డలితో ఆ అన్నభాండము పగలకొట్టినాను. "నా కడుపు చెడ బుట్టినావు. నీ తల్లి దొడ్డది. నేను పరాయి ఆడదాన్ని కన్నెత్తి చూడలేదు. నీవు కులనాపకపు ముండవు పుట్టావు". నీవు – నీవు చచ్చిపోరాదూ" అన్నాను. నాకు ఏడుపు వచ్చింది. ఆపుకోలేక పోయినాను. పెద్ద పెట్టున ఏడ్చినాను. ఆ తరువాత ఏమయిందో తెలియదు.

బారెడు పొద్దుఎక్కింది. జీతగాడు వచ్చి కేకలు వేస్తే నిద్ర మెలుకువ వచ్చింది. లేచి చూచినాను. జోతి లేదు. యిల్లంతా బావురుమంటూ ఉంది. మనస్సు పరిపరి విధాల పోయింది. అట్లాగే లేచి పొలము పోయినాను. ఏ పనీ చేయబుద్ధి పుట్టలేదు. జీతగాండ్లకు ఆయా పనులు పురమాయించి బీటిలోకి పోయి దూడలనూ, ఆవులనూ మేపడము మొదలు పెట్టాను. జోతి ఏమయిపోయింది అనే ఆలోచన పట్టుకొంది. మధ్యాహ్నాము దొర యింటినుంచి అన్నము వచ్చింది. తినను అన్నాను. సాయంత్రము దొర వచ్చి అన్నము తినమన్నాడు. "ఇక అన్నము ఈ జన్మకు తినను" అన్నాను. దొర ఎంతో చెప్పాడు. నా చెవుల కాయన మాటలు ఎక్కలేదు. ఆ రాత్రి గొడ్ల కొట్టములో పడు కొన్నాను. మరునాడు లేవ బుద్ధిపుట్టలేదు. అట్లాగే పడు కొన్నాను. రెండు రోజులూ ఉపవాసముతో ఉన్నాను. మూడో రోజు తెల్లవారుతూనే జీతగాడు వచ్చి "జోతి బావిలో తేలింది" అన్నాడు. మారు మాట్లాడకుండా బయలుదేరినాను.

అంతకాలమూ నేను మోటతోలిన బావిదగ్గరకు పోయినాను. జోతిని బావిలో నుంచి బయటికి తీసి నాను. చూచినాను. నా కాళ్లు నన్ను అక్కడే నిలవ నీయలేదు. నా కండ్లు బైర్లు కమ్మినవి. పరుగెత్త బుద్ధి పుట్టింది. పరుగెత్తుకొని వస్తున్నాను. ఎదుట కంప తొడుగులకు గుచ్చినా రాగోలలు కనిపించినవి. నేను స్వయముగా చేయించిన రాగోల ఒకదాన్ని ఆ కంప తొడుగులో నుంచి బయటకు ఊడబెరికినాను. ఆ రాగోల బుజాన పెట్టుకొని నురుగులు కక్కుకొంటూ దొర ఇంటి వైపుకు పరుగెత్తుతున్నాను. ఎదురుగుండా చిన్నదొర వస్తూ ఉన్నాడు. "వస్తూ ఉన్నావా – నీ కోసమే వస్తూ ఉన్నాను" అన్నానో లేదో నా బుజము మీది నుంచి రాగోల లేచింది. రెండు చేతులతోనూ చిన్నదొర నెత్తిన బాదినాను. పుర్రె దానిమ్మ పండులాగా పగిలి పోయింది.

ఆ కళేబరాన్ని బుజాన వేసుకొన్నాను. వేడివేడి నెత్తురుతో స్నానము చేస్తూ గ్రామ మనసబు ఇంటికి పోయినాను. "ఓ మునసబూ! ఈ బ్రాహ్మణుడు నా కూతురిని చెరిచాడు. నా కోపానికి అదిపోయి బావిలో పడి చచ్చింది. నేను బ్రాహ్మణ్ణి చంపాను. ఇక నీవు చేసేదోదో నీవు చేయి. నన్ను ఉరితీయించు బాబూ" అని ఆ కళేబరాన్ని అక్కడ పారేశాడు.

❖ ❖ ❖

జడ్జీతో ఎన్నివిధాలో చెప్పుకొన్నాను. నేను మంచి కత్తితో చంపివేసినాననీ, నన్ను ఉరితీయించమనీ వేడుకొన్నాను. ఆ జడ్జీ నా మాట వినలేదు. నా కోర్కె మన్నించలేదు. తాత్కాలిక చిత్త భ్రమణము వల్ల ఖూనీ చేసినాడు అనీ, జీవితాంతము శిక్ష అని చెప్పినాడు.

ఇందువల్ల ఈ జయిలుకు వచ్చినాను. ఇప్పుడు విడుదల చేస్తే ఏ ఊరు పోయేది – ఏమి చేసేది?"

"కోటయ్యా, మా ఊరు రా. నా దగ్గిర ఉందువు గాని. నీవు ఏమీ చేయనక్కరలేదు" అని నేను అన్నాను.

కోటయ్య కొంత సేపటికి నవ్వుతూ "పంతులూ, నీవు చాలా చదువుకొన్నావు. చెప్పు – నేను చేసింది ధర్మము అంటావా అధర్మము అంటావా?"

"ఓయి వెర్రివాడా – ఈ ప్రపంచములో సుఖదుః ఖాలూ, ధర్మాధర్మాలూ, పుణ్యాపాపాలూ నులకతాడుకు మల్లే పెనవేసుకొని ఉన్నవనీ, ఇక్కడికి ఇది సుఖము ఇక్కడికి ఇది దుఃఖము అనీ, ఇంతవరకూ ధర్మము, ఇంతవరకూ అధర్మమూ అనీ విడదీయడానికి వీలు లేదని అన్నారోయ్ పెద్దలు".

"అట్లానా – బాగుంది" అంటూ కోటయ్య తూర్పు దిక్కు చూచి "అరే! తెల్లవారవస్తూ ఉంది. పొద్దు కండెలు విచ్చుతూ ఉంది" అంటూ "ఏతీరున ననుదయ జూచె దవో ఇనవంశోత్తమ రామా – నాతరమా భవసాగర మీదను" అంటూ దిక్కులు పిక్కటిల్లి పోయేట్లుగా పాడడము మొదలుపెట్టినాడు. ■